జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
బుధవారం | 25 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 10



## నేటి నుండి ఇంటర్ పరీక్షలకు
# పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నిర్వహణకి పరీక్ష కేంద్రాల్లో

మిగతా 2 లో...




# మావోయిస్టు అగ్ర నేతల లొంగుబాటు

- కాల్వ పల్లికి చెందిన
- బడే చొక్కా రావు అలియాస్ దామోదర్

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :** మావోయిస్టు అగ్రనేతలు తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఇందులో ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు కాగా మరో ఇద్దరు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు. ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులపై తలా రూ. 25 లక్షల రివార్డు ఉండగా, మరో ఇద్దరు రాష్ట్రకమిటీ సభ్యులపై తలా రూ. 20 లక్షల రివార్డు ఉన్నది. నలుగురూ ఒకేసారి లొంగిపోవడంతో తెలంగాణకు చెందిన లీడర్లు ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో ఇద్దరే ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగిపోయినవారిలో కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ , పోలిట్‌బ్యూరో సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ

మిగతా 2 లో...



Tipiri Thirupati @ Devuji @ Kumma dada, CCM & PBM | Malla Raji Reddy @ Sangram, CCM | Bade Chokka Rao @ Damodar @ Jagan, SCM & TSC Secretary | Nune Narsimha Reddy @ Ganganna @ Sannu dada, SCM



## హెల్త్ సిటీపై..
# సీఎం నిర్లక్ష్యం

### హరీష్ రావు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీపై ఉన్నశ్రద్ధ పేదలకు ప్రాణం పోసే వరంగల్ 'హెల్త్ సిటీ'పై లేదని ఆయన విమర్శించారు. వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మంగళవారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 24 అంతస్తుల వరకు నిర్మాణం పూర్తయిన ఈ ప్రాజెక్టు 2024 దసరాకే ప్రారంభం కావాల్సి ఉండగా, కాంగ్రెస్ పాలనలో ఆలస్యం జరుగుతోందన్నారు. 2000 పడకల ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన


మిగతా 2 లో...

## గుడ్ మార్నింగ్ స్కూల్ లో అన్వల్ కల్చరల్ ప్రోగ్రాం

- 32 సంవత్సరాలుగా విద్యారంగంలో దూసుకుపోతున్న గుడ్ మార్నింగ్ స్కూల్
- కరస్పాండెంట్ ఎం ఎం శశి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో 32 వ అనివర్సరీ ఘనంగా నిర్వహించరు . ఈ సందర్భంగా పిల్లలతో కల్చరల్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వారి నృత్యాలతో అలరించారు. విద్యాలయం స్థాపించి 32 సంవత్సరాలు నడుస్తున్న తరుణంలో ఈ కల్చరల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఎం ఎం శశి పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు మెరిగైన విద్య నందించడం తమ బాధ్యతని ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ అందించడం మా పాఠశాల యొక్క బాధ్యతని విద్యార్థులకు మెరుగైన విద్య తో పాటు ఆటపాటలు కల్చరల్ ప్రోగ్రామ్ తో విద్యార్థులను ముందుకు తీసుకుపోవడమే తమ బాధ్యతని పేర్కొన్నారు.



## ఇంటర్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల పక్కా నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

**హనుమకొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను పక్కా ఏర్పాట్లతో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు హైదరాబాద్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు డా. యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర



ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని జిల్లా స్థాయి

మిగతా 2 లో...

## మావోయిస్టు అగ్ర నేతల లొంగుబాటు



(మొదటి పేజీ తరువాయి...)



కార్యదర్శి బడే చొక్కా రావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న ఉన్నారు.

**దశాబ్దాల అజ్ఞాత జీవితానికి స్వస్తి**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ (62) 1978లో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. దాదాపు 44 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితంలో ఉన్నారు. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు ఎన్‌కౌంటర్లో 2024 మే 21న మృతి చెందిన తర్వాత తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన మల్లా రాజిరెడ్డి (76) అలియాస్ సంగ్రామ్ 1974లో రాడికల్ విద్యార్థి సంఘం ద్వారా పార్టీలోకి వెళ్లిపోయారు. దాదాపు 46 సంవత్సరాలుగా అజ్ఞాతజీవితం గడిపిన ఆయన ప్రస్తుతం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల, కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ (47) పదవ తరగతి చదువుతూనే 1996లో పార్టీలోకి వెళ్ళిపోయారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం వల్లూరు గ్రామానికి చెందిన నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న (62) జననాట్యమండలి ద్వారా 1990లో పార్టీలోకి వెళ్ళిపోయారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఈ నలుగురూ ఒకేసారి తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోయారు.

## ఇంటర్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల పక్కా నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్



(మొదటి పేజీ తరువాయి...)

చర్యలను వివరించారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ— పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, ప్రశ్నపత్రాల రవాణా, భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక పరిశీలకులను నియమించాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరీక్షల సమయంలో చట్టవ్యవస్థ పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు వంటి అంశాలపై పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు అన్ని విభాగాలతో సమన్వయం చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్ లతో కలిసి మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 25వ తేది నుంచి మార్చి16వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8605 విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు, ఇందులో 4211 ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని, ఇందుకు జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాలలో క్లాక్ రూమ్ సౌకర్యం ఉండాలని ఎట్టి పరిస్థితిలో మొబైల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా పక్కాగా నిఘా పెట్టాలన్నారు. విద్యార్థులు నిర్ధేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఈ సారి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా హాల్ టిక్కెట్ పైన క్యూ.ఆర్ కోడ్ ఏర్పాటు చేశారని తద్వారా ఆ కోడ్ ను స్కాన్ చేస్తే సంబంధిత పరీక్ష కేంద్రాల వివరాలను తెలుపుతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెంబర్ 14416 కి ఫోన్ చేస్తే నిపుణులు కౌన్సిలింగ్ లు ఇస్తారన్నారు. విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9550371371 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్ష కేంద్రాల్లోని కల్పించిన వసతులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనే ఉండాలన్నారు. ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకు వెళ్లేందుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించామని, ఈసారి కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, పరీక్షలను విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటుతో పాటు ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి , తహసీల్దార్ లు, విద్యాశాఖ, మెడికల్, ఆర్టీసీ సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అల్ఫోర్స్ స్కూల్ అన్యువల్ డే.

- పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు.





**వర్ధన్నపేట ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ పరిధిలోని అల్ఫోర్స్ స్కూల్ లో నిర్వహించిన అన్యువల్ డే సందర్భంగా అల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ వూట్కూరి నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు అన్యువల్ డే ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు. తొలుత స్కూలుకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు మరియు చేసిన సాంస్కృతిక పరిస్థితులను అలదింపచేశాయి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించడంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి – రాజేందర్, కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్త్ సిటీపై సీఎం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)



డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. పూర్తిస్థాయి సేవలకన్నా కేవలం ఓపీ సేవలతో ప్రారంభిస్తామని చెప్పడం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని బస్తీ దవాఖానా గా మార్చడమేనని వ్యాఖ్యానించారు. ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, బీఆర్ఎస్ పాలనలో ఉచిత గుండె శస్త్రచికిత్సలు జరిగిన ఆసుపత్రి ఇప్పుడు మౌలిక వసతుల కొరతతో నిలిచిపోయిందన్నారు. ఆరోగ్య శాఖపై ప్రభుత్వం తక్షణం సమీక్ష చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.దేవాదుల ప్రాజెక్టు పనులపైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని హరీష్‌రావు విమర్శించారు. మోటర్లు పూర్తిస్థాయిలో నడపక రైతులకు నీరందించడం లేదని ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పక్షాన అక్కడే నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు.ఈ పర్యటనలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క-సారలమ్మ ఈఓ వీరస్వామికి ఘన సన్మానం

**హనుమకొండ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**



చారిత్రక ప్రాశస్త్యం గల రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మంగళవారం ఫాల్గుణ శుద్ధ సప్తమి సందర్భంగా నిత్యానిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం రుద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం చేసి ప్రత్యేక పూజలు జరిపారు.ఈ సందర్భంగా మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరస్వామి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు మేడారం సమ్మక్క,సారలమ్మ ఈఓగా బాధ్యతలు స్వీకరించిన వీరస్వామి, జాతరను దేవాదాయ శాఖ తరపున విజయవంతంగా నిర్వహించి భక్తుల ప్రశంసలు పొందారు. దేవాలయ అభివృద్ధి దిశగా నిరంతర కృషి చేస్తూ, మేడారం మార్గంలో గట్టమ్మ దేవాలయాన్ని దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకురావడంలో కూడా కీలక పాత్ర పోషించారు.ఈ సేవలకు గుర్తింపుగా వేయి స్తంభాల దేవాలయంలో ఆయనకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ ఇతర శాఖల సమన్వయంతో కోట్లాది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని, కొంతమంది శాఖల కారణంగా కొన్ని లోపాలు జరిగిన మాట వాస్తవమేనని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారం అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి మేడారం అభివృద్ధికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ ఈఓ డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగూ ఉపేందర్ శర్మ, సమ్మక్క,సారలమ్మ కార్యాలయ సూపరింటెండెంట్ అద్దంకి విజయ్ కుమార్, వేయి స్తంభాల దేవాలయ సీనియర్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్‌లో వృద్ధుడి హత్య



**హసన్పర్తి, ఫిబ్రరి- 24 ( ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం సిద్ధాపూర్ గ్రామంలో వృద్ధుడిని హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుదారు బాల్నే రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆయన తల్లిదండ్రులు బాల్నే మొగిలి, సరోజన గత ఇరవై సంవత్సరాలుగా హనుమకొండలో ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ జీవనం సాగించారు. సిద్ధాపూర్‌లో ఉన్న తమ సొంతింట్లో ఎవరూ లేకపోవడంతో బంధువైన వంగ ఇందిర నివసిస్తూ వచ్చేది. మూడు నెలల క్రితం సరోజన మృతి చెందగా, అనంతరం మొగిలి స్వగ్రామమైన సిద్ధాపూర్‌కు వచ్చి సొంతింట్లో ఉండసాగాడు. ఇదే సమయంలో వంగ ఇందిర, మొగిలి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని బాధితుడి కుమారుడికి పలుమార్లు చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం బంధువు నుంచి సమాచారం అందుకున్న రాజకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని చూడగా, మొగిలి ముఖం, నుదుటిపై పదునైన ఆయుధంతో కొట్టిన గాయాలు, ఛాతీపై మరియు మెడ చుట్టూ తీవ్ర గాయాలున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో వృద్ధుడు మృతి చెందినట్లు నిర్ధారణైంది.ఈ ఘటనపై వంగ ఇందిరపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఘటనకు గల కారణాలు, పరిస్థితులపై లోతైన విచారణ కొనసాగుతోందని హసన్‌పర్తి పోలీసులు తెలిపారు.

## నూతన వధువును ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలోమంగళవారం వివాహం జరుగుతున్న చిన్నపాక అఖిల ను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ స్థానిక నాయకులు అయిన స్థానిక సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు, ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్, పార్టీ ముఖ్య నాయకులు పయ్యాల కొమురుమాళ్ళు, వేణు, సామ్రాట్, వెంకటలక్ష్మి, చిన్నపాక శ్రీనివాస్, రాపాక మురళి, తాళ్లపెల్లి భరత్, సందీప్, సుధీర్, పోలేపల్లి ఉప్పలయ్య, నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి పండుగ వేడుకలలో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామం విద్యానగర్ తండా లోమంగళవారంస్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి పండుగ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఐత రామ్ చందర్, ఎండీ యూసఫ్, కోలా సంపత్, ల్యాదేళ్ల ప్రశాంత్ స్థానిక నాయకులు అయిన నేతవత్ శ్రీధర్, ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు లాప్ ట్యాప్ లు పంపిణీ

- **అందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఐదుగురు దివ్యాంగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ల్యాప్ ట్యాప్ లను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు దివ్యాంగులకు ల్యాప్ ట్యాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సామాజిక వేత్త ఈ. వి. శ్రీనివాస్ రావు, ఎఫ్ ఆర్వో రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాద చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీను బాబు ప్రజల పట్ల అపారమైన సేవా భావం కలిగిన నాయకుడని, ప్రజలకు మరియు కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపీ రాణి బాయ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్లా తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, మరియు ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి



**శాయంపేట ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని పరకాల ఏసిపి సతీష్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని మాందారి పేట జాతీయ రహదారి ప్రక్కన రోడ్డు భద్రత నియమాలలో భాగంగా వాహనదారుల కు కొన్ని సూచనలు సలహాలు చేశారు. ప్రతి ఒక్క వాహనదారుడు సరియైన పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని సూచించారు. చిన్నపిల్లలు వాహనాలు నడపడం నేరమని, తల్లిదండ్రులు ఆ పిల్లలకు వాహనాలు ఇస్తే వారికి ఏమైనా జరిగితే అది తల్లిదండ్రులదే బాధ్యత అని అన్నారు. వాహనం ఇచ్చిన వారికి జైలు శిక్ష విధించబడుతుందని పేర్కొన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి దాటవలసి ఉంటుందని అన్నారు. ప్రాణాలను కాపాడుకోండి అనే ప్రోగ్రామ్ ను డిసిపి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని అన్నారు. తప్పకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా తమ ఇళ్లలోనికి చేరాలని అన్నారు. మీ భద్రతే పోలీసు వారి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రమాదాలకు గురై మీ కుటుంబాలకు తీరని శోకాన్ని మిగిల్చకూడదని అన్నారు. అనంతరం హెల్మెట్లను వాహనదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్,శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్, పోలీస్ సిబ్బంది స్థానిక సర్పంచ్ కుక్కల సరోజన చలివాగు ప్రాజెక్టు డైరెక్టర్ కుక్కల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానం

**హన్మకొండ పిబ్రవరి 24(ప్రజా జ్యోతి ):**జాతీయ చేనేత దినోత్సవం (07-08-2026) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల కోసం ప్రతిష్టాత్మకమైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హన్మకొండ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి తెలిపారు.ఈ అవార్డులు చేనేత కళాకారులు మరియు చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, సృజనాత్మకత, ప్రత్యేకత ఆధారంగా ప్రదానం చేయబడతాయి. ఎంపికైన వారికి రూ.25,000/- నగదు బహుమతి, చేనేత శాలువా, మెమెంటో మరియు మెరిట్ సర్టిఫికేట్ తో సత్కారం జరగనుంది.**అర్హతలు:**చేనేత కళాకారులు:31-12-2025 నాటికి 30 సంవత్సరాలు పూర్తిచేసి ఉండాలి.చేనేత రంగంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి.**చేనేత డిజైనర్లు:**31-12-2025 నాటికి 25 సంవత్సరాలు పూర్తిచేసి ఉండాలి.చేనేత డిజైన్స్ రంగంలో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారాన్ని నింపి 31-03-2026 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ, హన్మకొండ కార్యాలయానికి సమర్పించాలి. గడువు తీరిన తరువాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు.దరఖాస్తుదారుల ఉత్పత్తులను 15-05-2026 లోపు మగ్గంపై ప్రత్యక్షంగా తనిఖీ చేయబడుతుంది.దరఖాస్తు ఫారాలు పూర్తి వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ, హన్మకొండ జిల్లా కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్య క్రమంలో పాల్గొని నిరసన తెలిపిన బిజెపి నేత రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)** నర్సంపేట నియోజకవర్గం, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలపైన,తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ని అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని,నిర్మల్ లో కారులో ప్రయాణిస్తున్న ఒక హిందూ కుటుంబం పై దాడి చెయ్యడాన్ని నిరసిస్తూ నర్సంపేట వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి నాయకులుఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ నిన్న జరిగిన దాడులు – ఒకవైపు ఏకంగా ఎమ్మెల్యేలపైనే దాడులు జరుగుతుంటే.. మరోవైపు సామాన్యులపై నిత్యం దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయి.ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను ముఖ్యంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని ఈ విధంగా నిర్బంధించడం అనేది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం –రాష్ట్రంలో కనీసం పూర్తిస్థాయి హోంమంత్రిని సైతం నియమించకుండా..శాంతిభద్రతను పూర్తిగా గాలికి వదిలేసి, సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ఏమాత్రం పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరిని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జూలూరు మనీష్ గౌడ్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులుగడ్డం ఆంజనేయులు, అబోతు రాజు,బాల్నే జగన్,కుంభం కోమల్ రెడ్డి, జుర్రు రాజు, కట్కూరి దామోదర్,పొదిల్లా రామచందర్ దుగ్యాల సమ్మయ్య, ఠాకూర్ శివాంజన్ సింగ్,పంజాల శ్రీరామ్, ముత్యల శ్రీనివాస్,జరుపుల వీరన్న,వసంత కుమారి చేను నరేష్, అచ్చ దయాకర్, సామల ప్రవీణ్, కీసరి సాంబారాజు,గంధం రాజు, ఊరటి శ్రీకాంత్,అన్వేష్, తప్పేట్ల సతీష్,ఆరెపల్లి నర్సయ్య నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న వివిధ పదాధికారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- ఆశాలపై రాజకీయ వేధింపుల అరికట్టాలి
- బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**నర్సంపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి )**నర్సంపేట ఆశా కార్యకర్తలకు పెండింగ్ లో ఉన్న పారితోష్కాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (BRTU అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇచ్చే కొద్దిపాటి పారితోషకాలకు కూడా సమయానికి రాకపోవడం వల్ల ఆశా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోంచి వస్తే ఒకటవ తారీఖునే వేతనాలు ఇస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఆచరణలో అలా లేదని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఆశలకు రావాల్సిన లెప్రసి,పల్స్ పోలియో డబ్బులు కూడా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.జిల్లాలో ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని కొద్దిమంది అధికారులు రాజకీయ ఒత్తిడి లకు గురై ఆశాలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఏ ఒక్క ఆశ అధైర్య పడకుండా ఉండాలని ఆశలందరికి యూనియన్ అండగా ఉంటుందని ఒత్తిడిలకు గురై అధికారులు ఆశాల పైన ఏమైనా చర్యలు తీసుకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత నాయకులు రూపావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చంద్రమౌళి జన్మదిన వేడుకలు

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్,బిజెపి మండల నాయకులు కన్నబోయిన ఐలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పనిచేస్తూ 42 సంవత్సరాలు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న అంబాల చంద్రమౌళి బలహీన పక్షాన బలమైన గొంతై నిరంతరం ఉద్యమాన్ని నడిపిస్తూ ముందుకు సాగుతున్న అంబాల చంద్రమౌళి మరిన్ని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ దళితుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న చంద్రమౌళి రాబోవు రోజుల్లో బలమైన ఉద్యమాలు దళితుల కోసం చేయాలని ఆకాంక్షించారు. అదే తరుణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాల కోసం ఎమ్మార్పీఎస్ ఎన్నో ఉద్యమాలు చేసిందని ఈరోజు పుట్టినరోజు వేడుకలను జరుపుతున్న చంద్రమౌళి భవిష్యత్ కాలంలో ఎన్నో పోరాటాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, బీజేపీ సీనియర్ నాయకులు దడిగల వెంకటేష్,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కుడిమేత సమ్మయ్య, మన్నెసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దల రాంబాబు, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు చింత కుంట సదానందం,ఉపాధ్యక్షులు కొలుగురి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ని సందర్శించిన జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్




**పాలకుర్తి ఫిబ్రవరి 24/ ప్రజా జ్యోతి :** మండలంలోని గూడూరు గ్రామ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లోను గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది విద్యార్థుల సమస్యలను తెలుసుకొని జరిగింది అనంతరం లవ కుమార్ మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న విద్యార్థులు రకాల సమస్యల తో బాధ పడుతున్నారన్నారు హాస్టల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ సరిగా పనిచేయడం లేదని, నాణ్య మైన భోజనం అందించే విధంగా చూడాలని తెలిపారు. గడువు అయి పోయిన స్నాక్స్ అందించడం అది విషపూరిత ఆహారంగా మారుతుందని అన్నారు. స్నాక్స్ అందించడం ఖచ్చి తంగా గడువు కాలం ఉన్న స్నాక్స్ అందించాలని అన్నారు మూత్రశాలలో అపరిశుభ్రంగా ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవు తున్నారని, సబ్జెక్ట్ కి సరిపడా అధ్యాపకులు లేనందున విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో లోపం ఉందని అన్నారు తక్షణమే ఉన్నత అధికారు లు ఈ హాస్టల్ని సందర్శించి సమ స్యలను పరిష్కరించే విధంగా చూడాలని డి మాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ కడారి మానస ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యాపన్న రాథోడ్ జిల్లా సహా కార్యదర్శి ఆర్య జిల్లా నాయకులు వంశీ నవీన్ అరవింద్ సాత్విక్ పాల్గొన్నారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం కొనసాగించాలి

- ఏసీపీ రవీందర్ రెడ్డి



**నర్సంపేట ఫిబ్రవరి 24,( ప్రజా జ్యోతి ):**నర్సంపేట బస్టాండ్ ఆవరణలో ఏసీపీ రవీందర్ రెడ్డి సీఐ శ్రీనివాస్ ఎస్సైలు రవికుమార్, అరుణ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. రోజువారీగా జరుగుతున్న అతివేగం మద్యం ప్రమాదంలో దృష్టిలో పెట్టుకొని బైక్ పై వెళ్తున్న ఇద్దరు తప్పకుండా హెల్మెట్ ధరించుకోవాల్సిందిగా అలాగే ఆటో నడుపుతున్న కార్మికులు ఓవర్ స్పీడ్ వెళ్లకుండా ఓవర్ లోడ్ చేయకుండా ప్రమాదాలను అరికట్టేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## భూపాలపల్లి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్ లో ప్రతిభ

- జిల్లా ఎస్పీ సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ లు సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో జిల్లా పోలీస్ ప్రతిభ కనబరచడం అభినందించ విషయమని బాస్కెట్ బాల్ లో రెండు మెడల్స్ మహదేవపూర్ సీఐ. వెంకటేశ్వర్లు, హుస్సేన్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సాధించారని మరియు ఆర్మ రెజ్లింగ్ గోల్డ్ మెడల్ కాన్సిరాం రిజర్వు ఇన్స్పెక్టర్ గోల్డ్ మెడల్ సాధించగా వారిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది క్రీడ ప్రతిభను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడు ముందుంటుందని ఎస్పి అన్నారు.

## ఉపాధి హామీ పనుల పై కాట్రపల్లి సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి సమీక్ష



**రాయపర్తి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎం జీ ఆర్ ఎన్.ఆర్ ఈ జీ ఎస్) పథకం కింద చేపట్టి నట్టు వంటి పనుల గురించి మంగళవారంకాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి సమీక్షించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం నుండి కాట్రపల్లి గ్రామానికి విచ్చేసిన ఎంజీ ఎన్ ఆర్ ఇ జి ఎస్ ఆడిటర్స్ తో కలిసి గ్రామంలో చేపట్టిన పనుల గురించి తెలియజేయడం జరిగింది . కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన భవనం నిర్మాణం పనులు పరిశీలించిన ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి**



ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రెస్ క్లబ్ నూతన భవనం పనులను మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఐఏఎస్ పరిశీలించారు. నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఆమె, జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.భవనం నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె ఆదేశించారు. నిర్మాణ ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, భవనం దీర్ఘకాలం నిలకడగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఈ ఈ వీరభద్రం ఏఈ.ప్రసాద్. సురేష్.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ కార్యదర్శి ఆలువాల శ్రీనివాస్. పాత్రికేయుల నూక ప్రభాకర్.చింతల పల్లి వెంకటేశ్వర్లు ఠాగూర్. టీయూడబ్ల్యూజే.ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు గంపల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మొదటి విడత 9 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలనతో మొదటి రోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభించరు.ఈ కార్యక్రమానికి మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రాణి బాయ్ , మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, మహాదేవపూర్ ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, మహాదేవపూర్ తాసిల్దార్ రామారావు, టి వో టి గా కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :**వర్ధన్నపేట పట్టణంలో రోడ్డు భద్రత పై వాహనదారులకు అదనపు ఎస్సై మెరుగు రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులతో ఎస్ ఐ రాజు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం,ప్రాణాలకు ప్రమాదమని, ఏదైనా జరగరాని నష్టం జరిగితే కుటుంబం చిన్నభిన్నం అవుతుందని అన్నారు. కావున ప్రతి వాహనదారుడు కుటుంబాల భద్రతను దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న కొంతమంది వాహనాదారులకు హెల్మెట్ లను అందేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, పలువురు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ



**వర్ధన్నపేట / ఐనవోలు ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి** : ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామ 11వ వార్డు సభ్యులు బరిగెల స్వామి యొక్క తండ్రైన కొమ్మాలు మరణించగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే నాగరాజు.అనంతరం పున్నేలు నుంచి పంథిని రైతుల కోసం రోడ్డు పనులు జరుగుతుండగా స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు.ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, జేబీఎం జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, బండి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, యాకర సాంబయ్య, సమ్మెట రాజు, చిర్ర శ్రీనివాస్, మేకల సుధాకర్, బరిగెల ప్రసాద్, మేకల ప్రశాంత్, గద్దెల సుధాకర్ తోపాటు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో




**ఖానాపురం / ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):**ఖానాపూర్ మండలం కొత్తూరు, మనుబోతుల గడ్డ గ్రామాలలో ఎరువుల దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారిణి కె. అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిలువ, విక్రయ వివరాల రికార్డులను పరిశీలించారు. ఎరువులను 'యూరియా బుకింగ్ యాప్' ద్వారా మాత్రమే విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డీలర్లకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ ఉన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

- గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలి



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :**మండలంలో లోని రామోజీ కుమ్మరి గూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ భూక్య శంకర్ నాయక్ ,ఉప సర్పంచ్ భూక్య తిరుపతి ప్రారంభించినారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ నిర్వహణ అధికారి జి. సంపత్ రావు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను రైతులు వినియోగించుకోవాలని, లింగనిర్ధారణ వీర్యం అందుబాటులో ఉన్నది. దీని ద్వారా ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయాని దీనిని రైతు సోదరులువినియోగించుకోవాలని తెలిపినారు.ధమ్మన్నపేట పశువైద్య అధికారి డా.మలోత్ రాజేందర్ నాయక్ ఈ శిబిరం నకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గోపాలమిత్ర సేవలను పాడి రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. శిబిరంలో 66పశువులు రాగా 22 ఎదకు రాని 24 దూడలకు నట్టల నివారణ మందులు, 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ 11 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గద్దల ఐలయ్య,విజేందర్,గోపాలమిత్ర సూపర్వైజర్ ఏంపటి రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు మల్లెపాక సంపత్,మైదం రజిత,సుదగోని గోపాల్, పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాపు ఆధ్వర్యంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**మహాముత్తారం,ఫిబ్రవరి 24. ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న సర్పంచుల అందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు గోస్కుల సత్యం, మండల ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సమ్మయ్య, కార్యదర్శి రాజు నాయక్, సర్పంచులు అట్టెం రమేష్, కొడిప రాజు, పులిసె సుమలత, సగులం సుగుణ, భూక్య తిరుపతమ్మ, చీపురు రాజు, ఎన్నం సునీత, నాయకులు సగులం నరసింహ, చీపురు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనమాను వెంటనే అమలు చెయ్యాలి

- ఆర్డీఓ కి మెమోరాండం అందచేసిన రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):** నర్సంపేట నియోజకవర్గం, రైతులను గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం సాదాబైనామా అమలు చెయ్యకుండా మోసం చేస్తుంది.మరి ముఖ్యంగా మా నర్సంపేట నియోజకవర్గంలో, మున్సిపాలిటీ పరిధిలోని రైతులను ఇబ్బంది పెడుతున్న సమస్య ఏదైతే ఉందో అది సాదాబైనామా దానిని వెంటనే పరిష్కరించాలని నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కి మెమోరాండం అందించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా..గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ ఆటతో పర్వతగిరి పులకరింత!

- - జాజిరట, ఆటలో పాల్గొన్న యువకులు ,మహిళలు, పిల్లలు
- - గ్రామమంతా పండుగ వాతావరణం



**పర్వతగిరి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామ యువకులు, మహిళలు, చిన్నారులు కలిసి సంప్రదాయ జాజిరట ఆటను ఉత్సాహంగా నిర్వహించారు. సాయంత్రం వేళ గ్రామంలోని అందరూ ఇల్లు ఇల్లు తిరుగుతూ సమీకృతమై ఆటలో పాల్గొనడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితమవుతున్న యువతను సంప్రదాయ ఆటలు మళ్లీ కలిపే ప్రయత్నంగా ఈ కార్యక్రమం నిలిచింది. చిన్నారులు పెద్దలతో కలిసి ఆట ఆడటంతో గ్రామంలో ఆనందం, ఐక్యత పెరిగింది. గ్రామస్తులు మాట్లాడుతూ మన పాత ఆటలను మర్చిపోకుండా పిల్లలకు పరిచయం చేయడం అవసరం. ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్యానికి, ఐక్యతకు దోహదం చేస్తాయి అని గ్రామ పెద్దలు తెలిపారు.

## 250 మంది భక్తులతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 ( ప్రజాజ్యోతి ):** జనగామ భక్త బృందం ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేంద్రంలో ఉన్న 11 హనుమాన్ దేవాలయాలలో 11 మంగళవారాలు చొప్పున 11 సార్లు మొత్తం 11116 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి మంగళవారం జనగామ పట్టణంలోని వెంకన్న కుంటలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉద్యాపన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో నిర్వాహకులు మాదారపు కల్పన – సత్యనారాయణ, పజ్జూరి శారద – లక్ష్మీనరసయ్య తో పాటు 250 మంది భక్తులు హాజరై సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. తదనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదం అందజేయడం జరిగింది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం పట్టణంలోని మహిళలంతా ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులు అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# చాకలి కులస్తుల పై రెడ్ల కిరాతక క్రూర దాడి

- అంబేద్కర్ సెంటర్లో
- కొవ్వొత్తుల నిరసన ర్యాలీ



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలో నాయకులు నెగరకంటి రాజశేఖర్ ఆధ్వర్యంలో అగ్రకుల రెడ్ల దాడిలో మరణించిన బేబీ మౌనిక ఆత్మశాంతికి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో నాలుగు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణం గా చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ,మౌనిక ల పై అదే గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి,సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మధు రెడ్డి ఈ రెడ్డి వర్గం అంతా బూతులు తిడుతూ..దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేశారు, అన్నారు .రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపారు. ఈ రెడ్ల దురహంకార సంఘటనను బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ తీవ్రంగా ఖండిం–చారు. వెంటనే నిందితులపై హత్య నేరం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ,కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించాలి వారికి తగు నష్టపరిహారం చెల్లించాలి, వారికి వైద్యం చేయించాలి అని డిమాండ్ చేస్తున్నాం, ముఖ్యమంత్రి జిల్లా లో జరిగినందుకు వెంటనే వారు జోక్యం కల్పించుకొని నిందితులపై చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేశారు . లేని యెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం.చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివన్ మహారాజ్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి , జిల్లా నాయకులు సాంబశివ రావు శంకర్ ,మంగపేట అంబేద్కర్ సంఘం నాయకులు ఎంపల్లి వీర స్వామి , రజక సంఘం నాయకులు ముక్కెర లాలయ్య,పర్వతల ఎల్లయ్య పర్వతల లాలయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు చిటమట రఘు , మాల మహానాడు రాష్ట్ర ఉప అధ్యక్షులు గంపల శివ ఎంఎంఎస్. జిల్లా అధ్యక్షులు రాజేష్ ఎం జె ఎస్ ఏటూరునాగారం మండల నాయకులు కర్నె రమేష్ , మైనార్టీ సంఘం నాయకులు సద్దాం హుస్సేన్ విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు గాదె నరేష్ బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక.డీఎస్పీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు, విద్యావంతులు పాల్గొనడం జరిగింది.

## పసికందును హత్య చేసిన అగ్రకుల దురహంకారులను శిక్షించాలి

- ♦ సీపీఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజు సాంబయ్య



**పాలకుర్తి ఫిబ్రవరి 24 /ప్రజా జ్యోతి /** తెలంగాణ యావత్ సమాజం తలదించుకునేలా నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన కుటుంబం దైవ దర్శనానికి వెళ్ళితే టికెట్ లేదనే నెపంతో ఆ కుటుంబం పైన దాడి చేసి నెలల పసి కందు మరణానికి కారణమైన అగ్రకుల దూరహంకురులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించా లని సీపీఐ ఎం ఏల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం కొమ్మెర ఘటనకు నిరసనగ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా సాంబయ్య పాల్గొని మాట్లాడుతూ దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబ యజమాని గణేష్ అతని బంధువులతో పాటు ఆడవాళ్లను కూడా విచక్షణ లేకుండా బూతులు తిట్టి గదిలో వేసి బంధించి అత్యంత పాషవికంగా దాడి చేయడం అనాగరిక చర్యలకు పాల్పడిన దుండగులు నెలల పాపను కాళ్లపై వేసిన కనికరించకుండా నెలల పాపను అత్యంత పాశ వికంగా కాళ్లతో తన్ని ఆ పసిపాప మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అగ్రకుల దృహంకారులను తక్షణమే శిక్షించి అరెస్టు చేసి శిక్షించాలని సాంబయ్య డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ లో రెడ్డిలంతా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయానా బంధువులు అవటం మూలంగానే పోలీసులు అరెస్టు చేయడానికి జింకుతున్నారన్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరుగుతున్న వేళ నిందితులు ఎంతటి వారైనా ప్రజాస్వామ్యం ముందు అందరూ సమానమే అన్న వాదనకు కట్టుబడి నిందితులను అరెస్టు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అత్యంత కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు రజక సంఘం రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్ గాద్దే మాట్లాడుతూ సభ్య సమాజానికి తల్లిలాంటి సేవలు అందిస్తున్న రజక కులానికి దేవాలయంలో కూడా రక్షణ కరువైందని దేవాలయం సాక్షిగా రజకుల మీద దాడి చేసిన నిందితులను శిక్షించకపోతే మహిళ బట్టల్ని షాప్ చేయడమే కాదు మహిళలు పట్టి ఉన్న మనుషులను సాఫ్ట్ చేయడానికి కూడా వెనకాడ బొమ్మని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ ఎమ్మెల్యే వరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతు రజిత మాట్లాడుతూ ఒకపక్క దేశంలో హిందూ మతానికి ప్రమాదం జరిగిందనే భ్రమలు కల్పిస్తున్న హిందుత్వవాదులంతా హిందూ రజక కుటుంబం పై దాడి జరిగి పసికంతో మరణిస్తే హిందుత్వవాదులంతా ఎక్కడ భజన చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిందితులను శిక్షించాలని ఎస్సై లింగారెడ్డి కి పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు రాములు నాయక్ సంఘీ వెంకన్న.ఎమ్మార్పీఎస్ నాయకులు జలగం నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య. సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు.అనుముల అంజి రావు.చిట్యాల సమ్మయ్య. పొలాస సోమయ్య.పొన్న యాకయ్య.ఏడవెల్లి దండయ్య. మార్కొండయ్య. సీపీఐ ఎం ఏల్ నాయకులు జీడీ సోమయ్య. మహంకాళి శ్రీనివాస్. కొనకటి కళింగరాజు. పెద్ది రాహుల్. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర
- - జిల్లాలో నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.మంగళ వారం ములుగు జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం నుండి మార్చి 18 బుధవారం వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు,మార్చి 14 శనివారం నుండి ఏప్రిల్ 16 గురువారం వరకు పదవతరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వీటిలో 1981 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు, 1860 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్, చీటింగ్ వంటివి జరగకుండా చూడటానికి ముగ్గురు అధికారుల బృందంతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్,ఇద్దరుఅధికారులతో కూడిన ఒక సిట్టింగ్ స్క్వాడ్ టీమ్ ను ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా సమయానికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు.ఏటూరు నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోడానికి తుపాకులగూడెం నుండి ఏటూరునాగారం వరకు, వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు పేరూరు నుండి వాజేడు వరకు,వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు వెంకటాపురం నుండి వాజేడు వరకు,టిఎస్ డబ్ల్యుఆర్ జేసి జాకారం పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్నపేట నుండి జాకారం వరకు,టిజి మోడల్ స్కూల్ బండారుపల్లిలో పరీక్షలు రాసే విద్యార్థులకు జగ్గన్న పేట నుండి బండారుపల్లి వరకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడ్వాయి పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాసే విద్యార్థులకు బీరెల్లి రంగా పూర్ నుండి తాడ్వాయి వరకు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు హాల్ టికెట్ తప్ప ఎలాంటి వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతిలేదని,తమ వస్తువులు భద్రపరచడానికి క్లాక్ రూమ్ సిద్ధం చేశామని, పరీక్షాకేంద్రాల సమీపంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా బిఎస్ఎన్ సెక్షన్ 163(సిఆర్పి సి-144)అమలుచేయాలని, జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష పత్రాల తరలింపులో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని పరీక్షాకేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యవంతమైన బెంచీలను, లైటింగ్,వైద్య శిబిరం తదితర వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షల విషయంలో విద్యార్థులకు ఏవైనా సందేహాలు తలెత్తితే ప్రత్యేకంగా డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ 9390959967, 6281556365 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాలకే చేరుకోవాలని మధ్యాహ్నం 12 గంటలకు పరీక్ష పూర్తి అయిన తరువాతనే పరీక్షా కేంద్రాల నుండి బయటికి వెళ్లాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)సంపత్ రావు,డిఐఈఓ, డిఈఓ,ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి

- - అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్) రాయల ప్రభాకర్ రావు







**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి ):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు రెండవ విడత అరైవ్, అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్ హంటర్ రోడ్, నందు కాజీపేట ట్రాఫిక్ సిఐ వెంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్ ) రాయల ప్రభాకర్ రావు, ఏసిపి టి సత్యనారాయణ హాజరై అరైవ్, అలైవ్ ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యతను, డిఫెన్స్ డ్రైవింగ్ గురించి విద్యార్థులకు పవర్పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగింది. డిఫెన్స్ డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యతను, హెల్మెట్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు ప్రతి ఒక్కరు 18 సంవత్సరములు దాటిన వారు లైసెన్స్ విధిగా తీసుకోవడం తప్పనిసరి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సుమారు 150మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమలాకర్ కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ట్రాఫిక్ ఎస్ఐలు శ్రావణ్ కుమార్, సంపత్ మరియు కాజీపేట ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. అనంతరం శాయంపేట ట్రాఫిక్ జంక్షన్ లో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయుచున్న వారిని గుర్తించి వారందరికీ హెల్మెట్ ధరించడం యొక్క ఆవశ్యకతను తెలియజేసి, అట్టి వారికి డీసీపీ రాయల ప్రభాకర్ రావు, ఎసిపి టి సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్నలు హెల్మెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ సిబ్బందితోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దాడికి పాల్పడి చిన్నారి మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి

- - శాలివాహన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవు నూరి రవి, కందికొండ మోహన్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి ):** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన కుమ్మెర మల్లన్న జాతరలో కులం పేరుతో ఓ కుటుంబాన్ని దూషించి , చిన్నారిని కాళ్ళతో తన్ని చిన్నారి మృతికి కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని శంభునిపేట, రంగశాయిపేట శాలివాహన సంఘం బాధ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం రంగశాయిపేట శాలివాహన సంఘం భవనంలో చిన్నారి మృతికి సంతాపంగా కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష్య, కార్యదర్శులు ఆవునూరి రవి, కందికొండ మోహన్ మాట్లాడుతూ కులం పేరుతో కుటుంబాన్ని దూషంచి దాడి చేయడమే కాక 2 నెలల చిన్నారిని అక్కడున్న పెత్తందార్లు అమానావియంగా చంపడం దుర్మార్గమని అగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఘటన సమయంలో పోలీసులు అక్కడ వున్నప్పటికీ ఇలాంటి దారుణం చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, చిన్నారి మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు ఆవునూరి కుమారస్వామి, కోశాధికారులు కుమారస్వామి, బిక్షపతి, సంఘం సభ్యులు దేవేందర్, రాజేష్, సురేష్, విష్ణు, రాజు, మల్లేశం, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వెంకటాపురం,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కాల్వ సుందర్రావు మాస్టర్ ఇంటి వద్ద నుండి ఎస్.కె సర్ఫుద్దీన్ ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పార్టీ సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మంత్రి సీతక్క,భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు చొరవతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,మాజీ ఎంపిటిసి కొండపర్తి సీతాదేవి,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మంథని వారి అవగాహన సదస్సు



**టేకుమట్ల ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి న్యూస్** ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మంథని వారి అవగాహన సదస్సు టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలోయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు గ్రామీణ బ్యాంక్ టేకుమట్ల వారి సౌజన్యంతో బ్యాంకు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఇందులో ముఖ్యంగా బ్యాంకు ఖాతాలు నామిని ప్రాముఖ్యత రుణ సౌకర్యాలు,కేవైసీ అప్డేట్ ,ఇన్సూరెన్స్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగ మమత – శ్రీధర్,ఉప సర్పంచ్ గుమ్మడి నిర్మల – మల్లేష్,వార్డు సభ్యులు ఎడ్ల అరుణ, వడ్లకొండ సుజాత, తక్కల్లపల్లి సుజాత, మరియు టీజీబి టేకుమట్ల మేనేజర్ రాము మరియు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగేంద్రబాబు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ అశోక్,పూజిత, సుధాకర్,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పవన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శివనగర్ లో ఘనంగా శ్రీ శివపార్వతుల శాంతి కళ్యాణం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి ):** గ్రేటర్ వరంగల్ 34 డివిజన్ పరిధి శివనగర్ లో శ్రీ శివపార్వతుల శాంతి కల్యాణం కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల శాంతి కళ్యాణం వేద బ్రాహ్మణులు ధనుష్ శర్మ, అభిషేక్ శర్మ, ముక్కు కృష్ణ శర్మ మంత్రోత్సవాల మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. డివిజన్ నుండి భారీగా భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం స్వీకరించి పునీతులయ్యారు. కళ్యాణమనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో భవన సమితి అధ్యక్షుడు వడ్నాల మల్లయ్య, కన్వీనర్ వడ్నాల సదానందం , ప్రధాన కార్యదర్శి బూదారపు భాస్కర్, కోశాధికారి పాశికంటి రవికుమార్, పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు, శామంతుల బిక్షపతి, పాశి కంటి రాజేశ్వరరావు,ఊరుగొండ సారంగపాణి తౌటం మధు, బైరి శ్యాంసుందర్, కూచన రాజేశ్వరరావు రాపెల్లి చంద్రమౌళి, చిదురాల రాజలింగం, వైట్లకుమారస్వామి, దాసి సురేందర్, పిట్ట భాస్కర్ మిట్టపల్లి కోటేశ్వర్, బత్తుల సత్యం, కోడం సుధాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ దశరథం, డాక్టర్ ఎస్ రవీందర్ మంచాల కృష్ణమూర్తి,,శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్, బత్తుల నవీన్ , బైరి వేణు,కస్తూరి శ్రీనివాస్, రాగుల శ్యాంసుందర్, పులిపాటి భాస్కర్, , ఇతర కార్యవర్గ సభ్యులు, భక్తులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- - ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర సాధనకు నడుంబిగించి ఉద్యమాలలో పాల్గొన్న ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. మంగళవారం నగరంలోని ఉర్సు ప్రతాప్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు జైలు వెళ్లిన వారు, కేసు అయ్యి కోర్టు చుట్టూ తిరిగిన ఉద్యమకారుల సమావేశం నకు మరుపల్ల రవి సభ అధ్యక్షత వహించి మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు తమ కుటుంబాన్ని మరచిపోయి ఆర్థికంగా శారీరకంగా మానసికంగా నష్టపోయి ఈనాడు ఎంతో మంది ఉద్యమకారులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కేసులు అయి జైలు జీవనం గడిపిన వారికి నెలకు 25 వేల రూపాయల పింఛన్, 250 గజాల నివాస స్థలం ఇస్తానని హామీ ఇచ్చినందున వెంటనే హామీని అమలుపరచాలని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఎటువంటి కేసులు లేకుండా అనేక ఉద్యమంలో పాల్గొన్న వారిని పోలీస్ శాఖతో గుర్తించి వారికి కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరినారు. ప్రభుత్వం ఏర్పడిరెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకుంటే ఉద్యమకారులు అందరం సమిష్టి నిర్ణయంతో ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యమాలకు నేటి ప్రభుత్వమే ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు.ఈ సమావేశంలో ఉద్యమకారులు మాజీ కార్పొరేటర్ తాళ్ల ఉమాదేవి, శంకేసి లింగమూర్తి, కేతిరి రాజశేఖర్, కోదూరు నరేష్, మోక్ష అంకం దేవానంద్, బొద్దుల కుమార్ స్వామి, కించ ఆనంద్, సోమ మధుకర్, టి కనకరాజు, ఎం రాజ్ కుమార్, ఆవునూరి లక్ష్మి, కొడిపాక రమాదేవి, ముసినిపల్లి జమున, చిదురాల సుజాత, సోమ ఉపేంద్ర, కొండపాక లక్ష్మి లు ఉన్నారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందించిన స్నేహితులు



**రాయపర్తి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామనికి చెందిన రవికుమార్ ఈ నెల 17న అనారోగ్యంతో మరణించడంతో 10వ తరగతి 2002–2003 బ్యాచ్  వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్నేహితులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. రవికుమార్ కు ఇద్దరు కుమారులు కుటుంబ పరిస్థితులు పరిశీలించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం, వంట నూనె, రవికుమార్ జ్ఞాపకార్థం ఫోటో అందించడం జరిగింది. అనంతరం స్నేహితులు మాట్లాడుతూ కుటుంబ పెద్దగా ఉన్న రవికుమార్ ను కోల్పోవడం చాలా బాధకరమైన విషయం. మనందరికీ ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య అతను లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. రవికుమార్ కుటుంబానికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామని దుఃఖంలో ఉన్న రవికుమార్ కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మిటుకుల నరేష్, జోగుల కుమారస్వామి, మంద సంపత్, నరుకుడు రాజు, ఆబర్ల, రాజు, బైరి రమ,బోలేషా, జనగాం యాక దర్శనం, తూల రమేష్..గుడ్ల రాజు, నరుకుడు కుమారస్వామి.గడ్డం కుమారస్వామి.సట్ల మహారాజు కంజర్ల భాస్కర్. బందు హైమ.. కాడారి గూడం. నాంపల్లి దేవేందర్. బోయిని రాజ్ కుమార్, చెన్న రాజు, తాండ్ర ప్రభాకర్, చెన్న కుమార్ , హనుమకొండ రాజు, అన్నే బోయిన.రాజు,తాండ్ర భాస్కర్, గోనె అనిల్, తాటకాయల,రాజు ( పెద్దోడు). ఉప్పనూతుల రామ్మూర్తి, గొనె రాజు, మునిగడప. పరమేశ్వర్, చెదుపాక. సుధాకర్ నస్కూరి మహేందర్, బండారి సంపత్,. ఇజాష్ పాషా, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ మెడలో పుస్తెలతాడు దొంగతనం కేసును చేదించిన పోలీసులు

- నిందితుడి అరెస్టు రిమాండ్.



**చెన్నారావుపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):**ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని చెన్నారావుపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అంగన్వాడీ టీచర్ మెడలో నుంచి పుస్తెలతాడును అపహరించిన కేసును పోలీసులు కేవలం 12 రోజుల్లోనే చేదించి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.వివరాల్లోకెళ్తే... కంది గడ్డ తండాకు చెందిన గుగులోత్ సుజాత అనే అంగన్వాడి టీచర్ ఈనెల 12వ తేదీన నెక్కొండ బ్రిడ్జి వద్ద ఉండగా.. గూడూరు మండలం చిర్రకుంట తండాకు చెందిన బానోతు ఈరు 21 అనే యువకుడు మోటార్ సైకిల్ పై వచ్చి లిఫ్ట్ ఇచ్చాడు. కందిగడ్డ తండాలోని దుర్గమ్మ గుడి వద్ద ఆమెను దించిన నిందితుడు ఆమె వెనకాల వెళ్లి మెడలోని సుమారు 4 తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి మరియు సిసిఎస్ పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. మంగళవారం తిమ్మరాయిని పహాడ్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానస్పదంగా కనిపించిన బానోతు ఈరును అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించడం జరిగింది. పోలీసులు నిందితుడి నుండి 4 నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు, దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజేష్ రెడ్డి, కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్, యాకయ్య, స్వామి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ (గీసుకొండ), ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):**
గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం మూడు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.అందులో భాగంగామంగళవారం నిర్వహించిన మూడవ చివరి విడతలో వర్ధన్నపేట, పర్వతగిరి, నెక్కొండ నల్లబెల్లి మండలాలకు చెందిన సర్పంచులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక భూమికి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల వసూలు అంశాలను పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డీపీవో కల్పన, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పర్యటనల పేరుతో ప్రజాధనం వృధా

- రేవంత్ రెడ్డి సీఎం హోదాలో మూడుసార్లు దేవాదాల ప్రాజెక్టును సందర్శించిన అభివృద్ధి శూన్యం
- బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



**కన్నాయిగూడెం , ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):**నీళ్లు నిధుల కోసమే తెలంగాణను కొట్లాడి తెచ్చుకుందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన సందర్భంలో నాగజ్యోతి సోమవారం విలేకరితో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటన నేపథ్యంలో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదని అర్థమైందని అన్నారు. పర్యటనల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం జరగడంలేదని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడుసార్లు దేవాదుల ప్రాజెక్టును సందర్శించారని, అయినప్పటికీ ఎలాంటి అభివృద్ధి కల్పించడం లేదని ఆమె ఆరోపించారు. కెసిఆర్ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యంగా ములుగు ప్రాంత అభివృద్ధి కోసం కేసీఆర్ ములుగును జిల్లా చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం అనేక నిధులు విడుదల చేసి ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేశాడని ఆమె పేర్కొన్నారు. అలాంటి కెసిఆర్ ను విమర్శించే అర్హత కూడా రేవంత్ రెడ్డికి లేదని నాగజ్యోతి ఉన్నారు. దేవాదుల ప్రాజెక్టును మూడుసార్లు సందర్శించిన రేవంత్ రెడ్డి ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏమిటో బహిరంగ చర్చకు రావాలని ఆమె సవాల్ విసిరారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలోని ఏటునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలను స్థానిక మంత్రి సీతక్క ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ హయాంలోనే ఆయా మండలాల్లో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి నేటి వరకు సీతక్క ఆ ఐదు మండలాల్లో ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. మంత్రి సీతక్కకు పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యాటకశాఖ కేటాయిస్తే బాగుంటుందని నాగజ్యోతి ఏద్దేవా చేశారు. ములుగు జిల్లా ప్రజల పట్ల సీతక్క కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని, అది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క కలుగజేసుకొని ఏజెన్సీలోని ఐదు మండలాలకు మనం ఎలాంటి సహాయ, సహకారాలు అందించలేదని సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేయటాన్ని మనం ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. గంగారం, కొత్తగూడ మండలాలకు పాకాల లో లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు. గంగారం, కొత్తగూడ మండలాల్లో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రామప్ప చెరువులో ఎలాగైతే దేవాదుల నీటిని లిఫ్ట్ ద్వారా విడుదల చేస్తున్నారో... అలాగే మరో  లిఫ్ట్ పాకాల లో ఏర్పాటు చేసి గంగారం, కొత్తగూడ మండలాలకు సాగు నీటిని అందించాలని ఆమె డిమాండ్ చేశారు.అలాగే ఏటూరునాగారం, మంగపేట, తాడువాయి మండలాలకు కన్నాయిగూడెము మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ నుంచి కాలువల ద్వారా సాగునీటిని అందించాలని ఆమె డిమాండ్ చేశారు. కాల్వ ద్వారా సాగునీటి అందించడం వీలుకాకుంటే లిఫ్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా రైతులకు సాగు నీటిని అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్ధ రాజకీయాలను అవలంబిస్తుందని నాగజ్యోతి అన్నారు. 6,000 వేల కోట్లతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనుల్లో కమిషన్ల కోసమే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18,500 వేల కోట్లకు అంచనా విలువను పెంచడం జరిగిందని ఆమె ఆరోపించారు. సమ్మక్క బ్యారేజ్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు త్రాగునీరు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, కుడుములు లక్ష్మీనారాయణ, లకవత్ నరసింహనాయక్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఆకుతోట చంద్రమౌళి, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,  కోగిల మహేష్, కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు, గోనెల భారత్, కోగిల లక్ష్మీ, బైకని అనూష సాగర్, మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, పోరిక విజయరాం నాయక్,మాచర్ల ప్రభాకర్, అజ్మీరా చందూలాల్ అనుముల సురేష్, మాజీ సర్పంచ్ గండి కుమార్, సర్పంచులు బానోతు సీతారాం, ఉప సర్పంచ్ అన్న తిరుపతి, పార్టీ నాయకులు కాకి పురుషోత్తం, గరిగ రఘు, ముంజల బిక్షపతి, చెదర సంతోష్, చల్లగురువుల తిరుపతి, పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

- ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

**వర్ధన్నపేట ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి :** హిందూ ముస్లింలు సోదరభావంతో మెలగడమే నిజమైన భారతీయత అని, మతసామరస్యానికి రంజాన్ మాసం ఒక గొప్ప వేదిక అని తెలంగాణ జన సమితి  వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎలిశాల రాజేష్ పేర్కొన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ,కఠినమైన నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు చేసే ఉపవాస దీక్షలు అభినందనీయమని కొనియాడారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదంతో అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆసిఫ్, చోటే, ఫయాజ్ మరియు గ్రామానికి చెందిన పలువురు ముఖ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విందు అనంతరం ముస్లిం సోదరులు రాజేష్  కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కళా రంగంలో రాణిస్తున్న ముద్దు బిడ్డ






- **అసిస్టెంట్ లైన్మెన్ తూర్పాటి శ్రీకృష్ణ..**

**టేకుమట్ల ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి న్యూస్** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన తూర్పాటి శ్రీకృష్ణ,తండ్రి ఐలయ్య గర్మిళ్లపల్లిలోఅసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తూ కళారంగంలో రాణిస్తున్నారు. ఉద్యోగానికి ముందు టీవీ,సినిమారంగాలలో రాణించారు. అనంతరం కష్టపడి ఉద్యోగం సాధించారు. అయినా సంతృప్తి చెందక కళా పై ఉన్న అభిమానంతో విద్యుత్ సంస్థ నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొని అందరి ప్రశంసలని అందుకుంటున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కొ మరియు తెలంగాణ డిస్కమ్స్ నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో వల్లంపట్ల నాగేశ్వరరావు రచించిన,నర్సంపేట లైన్మెన్ రాజేందర్ గౌడ్ దర్శకత్వం వహించిన తల కొరవి అనే నాటికలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాధాన్యం వహించి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలలో ద్వితీయ బహుమతి పొందారు. టేకుమట్ల సెక్షన్ ఉద్యోగి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి పొందడంతో మండల ఏఈ అంబీరు మణిదీప్,తోటి ఉద్యోగులు ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రస్థాయి పోటీలలో అనేకమంది ఉద్యోగులు పాల్గొనిన శ్రీకృష్ణ చేసిన ఏకపాత్రాభినయం, ఫాన్సీ డ్రెస్,డాన్సు, వంటి అద్భుతాలు కలిగిన పాత్రలను పోషిస్తూ అందరి మెప్పును పొందుతున్నాడు.ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాట్లాడుతూ సినిమా రంగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదుగుతూ,కళా రంగంలో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

## రజకుల పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి...



**టేకుమట్ల ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి న్యూస్** కుమ్మెర గ్రామంలో చాకలి కులస్తులపై దాడి చేసి రెండు నెలల పసిపాప మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని రజక సంఘం మండల అధ్యక్షులు చెలకాని శంకర్,వైనాలా రవీందర్,నిమ్మల స్వామి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబం స్వామి వారి దర్శనం కోసం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్ పెత్తందారులు రజకులను దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించి రెండు నెలలు నిండిన పసిపాపను నిర్దాక్షిణ్యంగా అతి కిరాతకంగా తన్ని చంపారని అగ్ర కుల పెత్తందారులకు పోలీస్ అధికారులు సహకరిస్తూ కొమ్ముకాస్తున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బలహీన వర్గాలపై నిత్యం దాడులు జరుగుతున్నాయని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగీ రవి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ, మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ మచ్చ పైడి మాదిగ జంగంపల్లి సారయ్య రమేష్ సంపత్ శ్రీధర్ కుమార్ మహేష్ భరత్ పాల్గొన్నారు.

# టమాట రైతు కష్టానికి ధర లేక కన్నీటి గాథ

- **.యూవ రైతు పెద్ది ప్రవీణ్ కన్నీటి గాథ**

**తరిగొప్పుల ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల కేంద్రం నర్సాపూర్ గ్రామానికి పెద్ది ప్రవీణ్ కి చెందిన తన మూడు ఎకరాల టమాట పంట వేయగా గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఆవేదనలో మునిగిపోతున్నారు. మార్కెట్ లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, సుమారు 75 కేజీల 3 పెట్టెల టమాటాలకు కేవలం రూ.100 మాత్రమే ధర పలుకుతోంది. ఈ ధరతో పెట్టిన పెట్టుబడికీ డబ్బులు రాక రైతులు ఏం చేయాలో అర్థం కాక కన్నీరు మున్నీరు అవుతున్నారు. 80 పెట్టెల టమాట తీయడానికి మాత్రమే సుమారు రూ.5,000 కూలీల ఖర్చు అయ్యింది. అదనంగా రూ.2,000 ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు అయ్యాయి. ఎరువులు, మందులు, సాగు ఖర్చులు కలిపి మొత్తం వ్యయం భారీగా పెరిగింది. కానీ మార్కెట్ లో ధరలు పడిపోవడంతో వచ్చిన ఆదాయం ఖర్చుకీ సరిపోని పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా యువ రైతు పెద్ది ప్రవీణ్ మాట్లాడుతూ,





"రైతు జీవనం కోసం పంట పండిస్తాడు. కానీ టమాటాకు ఇలా ధర లేకపోతే రైతు ఎలా బతుకుతాడు? ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలి. రైతు కష్టానికి విలువ ఇవ్వాలి," అని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు తన నిరసనగా తరిగొప్పుల బస్టాండ్ కేంద్రంలో టమాటాలను ఉచితంగా పంచిపెట్టడం రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో చూపిస్తోంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన మణికంఠ ఫౌండేషన్

- **ముఖ్య అతిథిగా ఎస్ ఐ రేఖ అశోక్**





**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి24** గణపురం మోడల్ స్కూల్ పాఠశాలలో మంగళవారం పదవతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని మాణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మాణికంఠ గౌడ్ నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ రజిత ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ రేఖ అశోక్ హాజరై పదవతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు ఈ సందర్భంగా మాణికంఠ గౌడ్ మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, మాణికంఠ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి

- **నిందితున్ని కఠినంగా శిక్షించాలి**
- **గణపురం రజక సహకార సంఘం నాయకుల నిరసన ర్యాలీ**



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి24** గణపురం మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తురాలు చంద్రకళ కుటుంబం పై దాడి చేసి రెండు నెలల చంద్రకళ కుమార్తెను కాలుతో తన్ని పాప చనిపోవడానికి కారణమైన రెడ్డి కులానికి చెందిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేస్తూ చనిపోయిన పాపకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన రజక కుల సంఘం నాయకులు.ఇలాంటి దాడులు మరి ఎక్కడ కూడా జరగకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని కుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం రజక సహకార సంఘం నాయకులు వైనాల వెంకటేశ్వర్లు, పసునూటి వెంకన్న, ఎన్నిండ్ల సమ్మయ్య, వైనాల భాస్కర్, పసునూటి రాజు, నేరెళ్ల సారయ్య, సభ్యులు పసునూటి శంకర్, నేరెళ్ల శంకర్, ఎన్నిండ్ల శంకర్, పసునూటి రాజు,ఎన్నిండ్ల శ్రీకాంత్, వైనాల లింగయ్య, పసునూటి మొగిలి, పసునూటి సాయి తేజ, మామిడి అజయ్, కాశీ మల్లు, రాచర్ల శంకర్ పాల్గొన్నారు.

## ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డిని కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు



**చెన్నారావు పేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):**నర్సంపేట ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ ప్రతినిధులు సిద్ధం చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏసీపీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు, శాంతిభద్రతల స్థాపనకు పోలీసు శాఖ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు మంద నరేష్, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, ఉపాధ్యక్షురాలు అల్వాల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

- నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్



**భూపాలపల్లి టౌన్ , ఫిబ్రవరి 24.ప్రజా జ్యోతి:**భూపాలపల్లి రజక సంఘం అర్బన్ అధ్యక్షుడు వైనాల శోభన్ బాబు ఆధ్వర్యంలో సుమారు 200 మంది తోటి నాగర్ కర్నూల్ లో జరిగినటువంటి కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న దేవాలయంలో మేము రజకులం ఈ గుడికి సున్నం వేసేది మేమే, ఈ గుడికి సేవ చేసేది మేమే ,మాకు టికెట్ ఎందుకు అని అడిగినందుకు టికెట్ తీసుకోవాలి అని నానా బూతులు తిట్టుకుంటూ కొట్టుకుంటూ, ఒక చిన్న రెండు నెలల అమ్మాయి మొఖం చూసైనా ఊరుకుంటారేమో అనుకొని ఆ చిన్న అమ్మాయిని దగ్గరికి తీసుకెళ్తే ,కాళ్లతోటి తన్ని చంపిన రెడ్డి వర్గానికి చెందిన ఒక ఆరుగురు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి తుకారాం రెడ్డి తదితరులు కలిసి మీరు రజకులైన సరే మీరు కూడా టికెట్ తీసుకోవాలి ,ఆ కుటుంబాన్ని నాన బూతులు తిట్టుకుంటూ విపరీతంగా కొట్టి కాళ్లతోటి తన్నిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు కావాలని అలాగే మర్డర్ కేసు కావాలని నమోదు చేయాలని భూపాలపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తా ఉన్నాం.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 24:**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపటినుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ జరగనున్నట్లు చీఫ్ సూపరింటెంట్ టి సురేష్ , డివో బి రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఎస్టి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8 గంటల వరకు చేరుకోవాలని అదేవిధంగా ఎటువంటి ఎలక్ట్రానిక్ వాచ్లు,షూస్ ధరించి లోపలికి రాకూడదని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎగ్జామ్స్ సెంటర్లో ప్రథమ సంవత్సర విద్యార్థులు 386 ద్వితీయ సంవత్సర విద్యార్థులు 354 మంది జనరల్ మరియు ఒకేషనల్ పరీక్షకు హాజరుకానున్నట్లు తెలియజేశారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుంది. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు తెలియజేశారు ఈ సమావేశంలో సిఎస్టి సురేష్ డివో రాజబాబు టీచింగ్ స్టాఫ్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# బాధ్యతగా వాహనాలు నడపాలి

- మహేందర్ ఆధ్వర్యంలో నెక్కొండలో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి )** రోడ్డు నిబంధనలు పాటించడం అంటే కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడం కాదని, అది మన ప్రాణాలను రక్షించుకోవడమని నర్సంపేట శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్లు మాట్లాడకూడదని, అతివేగానికి స్వస్తి చెప్పాలని మాధవ రెడ్డి సూచించారు. యువత బైక్లపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ప్రమాదం జరిగితే కుటుంబాలకు తీరని లోటు మిగులుతుందని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన 'అరైవ్ అలైవ్' పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు.ముగ్గురు వ్యక్తులు కలిసి బైక్ నడపడం (ట్రిబుల్ రైడింగ్) చట్టరీత్యా నేరమని ఎస్సై మహేందర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాయితీ జర్నలిజానికి నాంది ప్రజా జ్యోతి

- పాఠకుల అభిమానంతో ప్రజా జ్యోతి డైరీ ఆవిష్కరణ





**ఏటూరునాగారం, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :**నిజాయితీ జర్నలిజానికి నాంది ప్రజా జ్యోతి దిన పత్రిక పాఠకుల అభిమానంతో ప్రజా జ్యోతి డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళ వారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో "ప్రజా జ్యోతి" డైరీ, క్యాలెండర్‌ను .ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా (ఐఏఎస్) ఎఎస్‌పి మనన్ బట్(ఐపీఎస్) వారి చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా.ఐఏఎస్ మనన్ భట్ ఐపిఎస్ లు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఎఎస్‌పి మనన్ భట్ ఐపిఎస్ మాట్లాడుతూ, ప్రజలతో పోలీసుల మధ్య సాన్నిహిత్యం పెరగడంలో మీడియా వంతు విశేషమని తెలిపారు. బాధ్యతాయుతమైన వార్తా ప్రచురణ ప్రజాస్వామ్య బలోపేతం కి దోహదం చేస్తుందని చెప్పారు.ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అఫ్జల్. అలువాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజా జ్యోతి" 19 సంవత్సరాలుగా ప్రజల మద్దతుతో ముందుకు సాగుతోందని, స్థానిక సమస్యలను నిర్మొహమాటంగా ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏటూర్ నాగారం సి ఐ.అనుముల శ్రీనివాస్. ప్రెస్ క్లబ్ నాయకులు నూక ప్రభాకర్ చింతల పల్లి వెంకటేశ్వర్లు.ఠాగూర్.ప్రజా జ్యోతి పాత్రికేయుడు గంపల శివకుమార్.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.


## మండల కేంద్రంలో ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

- స్వీట్లు పంపిణీ చేసిన మండల యూత్ నాయకులు



**పలిమేల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకల సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కేక్ కటింగ్ చేసి స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీనుబాబు సేవలను కొనియాడారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి నాయకత్వాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న,మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకట స్వామి, మాజీ ఎంపీటీసీ రాజలింగు, జనగామ లక్ష్మయ్య, మందుల తిరుపతి, బాడిష సారయ్య, ఎర్రవెల్లి వసంత రావు, చెన్నూరి వెంకటస్వామి, కమల శ్రీనివాస్, బండారి మధు, వేములవాడ మహేష్, బౌత్ రామచంద్రం, యూత్ నాయకులు మోతే ఉమేష్, కలుగురి రాజకుమార్ మరియు తదితరులు పాల్గొనారు.

## కల్లెడ గ్రామంలో మంచి నీటి ట్యాంక్ శుభ్రత కార్యక్రమం



**పర్వతగిరి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)** :పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో గ్రామస్తులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ తక్కలపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నీటి ట్యాంక్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.నీటి ట్యాంక్‌లో బ్లీచింగ్ పౌడర్ వేసి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, అందుకే త్రాగునీటి వనరుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శుభ్రత కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని ఆయన అన్నారు.